మాట్లాడుతూ కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

గ్రూప్-1 పరీక్షకు సర్వం సిద్ధం

మహబూబాబాద్ రూరల్, జూన్ 7 : ఈనెల 9న జిల్లాలో జరిగే గ్రూప్-1 పరీక్షకు సర్వసిద్ధం చేసినట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానుకోటలో 7, తొర్రూరులో 5 సెంటర్లు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షకు మూడు రూట్లను, ఆరుగురు ఆఫీసర్లను 34మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 4,412 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్ష కోసం 82 మందిని ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఒక రోజు ముందే చూసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున మహిళలు గోరింటాకు వంటివి పెట్టుకోవద్దని సూచించారు. పరీక్షా కేంద్రం లోకి ప్రతి ఒక్కరూ షూ కాకుండా, చెప్పల్స్ మాత్రమే అనుతించనున్నట్లు తెలిపారు. పరీక్ష సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించేది లేదని పేర్కొన్నారు.

మహిళలకు గడ్డికోత యంత్రాలను అందజేస్తున్న మేనేజర్ శిలిష

గొర్రెల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి

తొర్రూరు, జూన్ 7: గొర్రెల పెంపకంతో మహిళలు అధిక అభివృద్ధి సాధించవచ్చని సాయి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ అడప శిరీష తెలిపారు. నాబార్డు సహకారంతో మండలంలోని కంతాయపాలెం, ఫత్తేపురం, మడిపల్లికి చెందిన 108 మంది మహిళలకు వారం రోజుల పాటు గొర్రెల పెంపకం, సంరక్షణపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వీరికి బ్యాంక్ లింకేజీ ద్వారా గొర్రెల కొనుగోలుకు రుణాలు పొందే అవకాశం కల్పించారని, గడ్డికోత మిషన్లను అందజేస్తున్నట్లు చెప్పారు. తొర్రూరు క్లస్టర్‌లో రానున్న రెండు నెలల్లో మహిళలతో నాణ్యమైన మాంసం ఉత్పత్తులను విక్రయించే పరిస్థితులను కల్పించినట్లు చెప్పారు. సంస్థ కో ఆర్డినేటర్ మంగళపల్లి సైదులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై ఆనందం

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, జూన్ 7 : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏఎస్సీ చెన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. షీటీమ్ ఏఎస్సై ఆనందం విద్యార్థులు, మహిళలపై హింసా, ఈవ్‌టీజింగ్, సైబర్‌క్రైమ్‌కు ఎవరైనా గురైతే వెంటనే షీటీమ్‌కు సంప్రదించాలన్నారు. మహిళలు, విద్యార్థులకు రక్షణ కల్పించేందుకు షీటీమ్‌లు పనిచేస్తున్నాయని, ఏదైనా అత్యవసరమైతే 100కు కానీ 8712656935 నంబరును సంప్రదించాలని సూచించారు. షీ టీమ్ సిబ్బంది అరుణ, పార్వతి, రమేశ్ పాల్గొన్నారు.

జిల్లాలో భారీ వర్షం

మహబూబాబాద్ రూరల్, జూన్ 7 : జిల్లాలోని అన్ని మండలాల్లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. బయ్యారం, గార్ల, గూడూరులో ఉరుములు, మెరుపులతో బలమైన గాలులతో కూడిన వర్షం పడింది. ఈ ఏడాది తొలకరిగా భారీ వర్షం కురవడంతో రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో బిజీగా ఉన్నారు. వర్షం కురిసి భూమి తేమ అనుకూలంగా ఉండటంతో రైతులు దుక్కులు సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని రామచంద్రపురం, పాతబజార్, ధర్మన్నకాలనీలో బలమైన గాలులకు చెట్లు నేలకొరిగాయి. మున్సిలిటీ సిబ్బంది వాటిని తొలగించారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మంబ్రాంచ్-2** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యల్లపుల సువర్ణ @ పంజా సువర్ణ**, W/o : **యల్లపుల హరికృష్ణ, వయస్సు :** 36 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 5-2-62, యాదవనగర్, డోర్నకల్, డోర్నకల్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : పురపాలక సంఘం డోర్నకల్, మండలం, మండల పరిషత్తు డోర్నకల్, రెవిన్యూ, జిల్లా: మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు, మహబూబాబాద్ వారి పరిధిలో గల డోర్నకల్ రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 9/అ మింజుమలే భాళీ స్థలము విస్తీర్ణం. 155.47 చ॥గ॥లు, సమము 129.98 చ॥మీ॥ ఇందులో బోర్‌వెల్ కలదు. సదరు స్థలములో ఎలాంటి నిర్మాణములు లేవు, ఏ వార్లు ట్లాకునకు సంబంధించినది కాదు.డాక్యుమెంట్ నెం.**2880/2019** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** షేక్ జానిమియా & ఇతరుల స్థలము, **పడమర :** 15 ఫీట్ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 33 ఫీట్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** అమ్మినవారి మిగతా స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Experience (M&F) Local & Kerala Teachers for Primary Hindi, English higher section Hindi Good Salary for fluent English, ELOHIM SCHOOL, Kommala, Wgl. 9390112329, 7702026999.

NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

పాఠశాల ఇలా.. విద్యార్థులు వస్తే ఎలా ?

పాఠశాల ఆవరణలో చెరువును తలపించేలా ఉన్న వర్షపు నీరు

దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపు నీరు

దంతాలపల్లి, జూన్ 7 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువులతో పాటు ఆటస్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ ఆచరణలో కనిపించడంలేదు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మొత్తం 290 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలోనే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలగా గుర్తింపు పొందింది. కానీ ఇప్పుడు పాఠశాల ఆవరణ అధ్వానంగా మారింది. విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇష్టపడేలా లేదు. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికి చెరువును తలపించేలా నీరు నిలిచింది. అందులో నుంచే పాఠశాల లోపలికి వెళ్లే పరిస్థితి ఉంది. ఇప్పుడే ఇలా ఉంటే వర్షాకాలంలో ఎలా ఉంటుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. మారో ఐదు రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్‌లపై దాడులు

మరిపెడ, జూన్ 7: మున్సిపల్ కేంద్రంలో నకిలీ ప్రైవేట్ క్లినిక్‌లపై శుక్రవారం వైద్యాధికారులు దాడులు నిర్వహించారు. పట్టణంలోని పలువురు గ్రామీణ వైద్యుల క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయొద్దని హెచ్చరించారు. ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలని, అర్హతలేని వైద్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీల్లో మరిపెడ పీహెచ్‌సీ వైద్యాధికారి గుగులోత్ రవి, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ కవిత

బాధితులకు పరామర్శ

కేసముద్రం, జూన్ 7: మండలంలోని కల్వలకు చెందిన కొండ్రెడ్డి రామిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మృతుడి పార్థివ దేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. అతడి కుమారుడు కొండ్రెడ్డి యాకూబ్‌రెడ్డిని పరామర్శించారు. ఆమె వెంట జడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, కముటం శ్రీను, మోడం రవీందర్, పిచ్చయ్య, నరేశ్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం

చిన్నగూడూరు, జూన్ 7: అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం అందుతుందని అంగన్‌వాడీ టీచర్ శివమ్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లి శివారు పూసలతండా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ స్కూల్ పిల్లలు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన బోధన

డోర్నకల్ : మాట్లాడుతున్న డీఈవో రామారావు

డోర్నకల్/ తొర్రూరు/ గార్ల/ నర్సింహులపేట/ దంతాలపల్లి, జూన్ 7 : సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందని డీఈవో రామారావు తెలిపారు. శుక్రవారం డోర్నకల్ జడ్పీ హెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఆంగ్ల విద్యా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలు, మన ఊరు మన బడి కార్యక్రమాలు ద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసినట్లు తెలిపారు. పదో తరగతి ఫలితాలల్లో మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా ప్లానింగ్ మాజీ కో ఆర్డినేటర్ డాక్టర్ విత్తనాల సుధాకర్, ఎంఈవో పూల్‌చంద్, హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తొర్రూరు మండలంలోని కొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారంలో కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయుడు రాయిపల్లి యాకయ్య, మాజీ సర్పంచ్ పాడ్యా రమేశ్ పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోనే ప్రీ ప్రైమరీ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. తండా వాసులు గుగులోత్ బిచ్చ, తల్లిదండ్రులు గుగులోత్ రమేశ్, గుగులోత్ మల్లేశ్, నవీన్, మంగూలాల్, కాంతమ్మ, దీప్లా, అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు. గార్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ బజారులో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం మాలోత్ శివ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయు లు మంగీలాల్, బాప్‌చంద్, పద్మ, మమత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నరెడ్ల ఉష పాల్గొన్నారు. నర్సింహులపేట మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల గురించి వివరించారు. దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో శుక్రవారం బడిబాట ర్యాలీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, వీవోఏలు, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

జీలుగ విత్తనాల విక్రయాలపై విచారణ చేయాలి

నిరసన తెలుపుతున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు, జూన్ 7: ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన జీలుగ విత్తనాలు పక్కదారి పట్టిన ఘటనపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విచారణ అధికారి మరిపెడ ఏడీఏ శోభన్‌కుమార్‌కు వినతి పత్రం అందజేసి, మండల వ్యవసాయశాఖ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు, ఆగ్రోస్ కేంద్రాల డీలర్లు, పీఏసీఎస్ విభాగంలోని కొందరు కలిసి సబ్సిడీపై వచ్చిన జీలుగ విత్తనాలను బినామీ రైతుల పేర తప్పుడు ధ్రువపత్రాలతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన రామకృష్ణ అనే దళారికి విక్రయించారని ఆరోపించారు. తొర్రూరు మండలానికి 500 క్వింటాళ్ల జీలుగ విత్తనం (1666 బస్తాలు) కేటాయించగా రూ.20లక్షల విలువైన విత్తనాలు ఆంధ్ర ప్రాంతానికి విక్రయించారని తెలిపారు. బ్లాక్‌లో విత్తనాలను అమ్ముతున్న షాపుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆంగ్రోస్ కేంద్రాలు, ఫర్టిలైజర్ షాపులపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వ్యవసాయశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కె.జనార్దన్‌రాజు, లేగల వెంకట్‌రెడ్డి, పల్లె సర్వయ్య, టీకు నాయక్, ధరావత్ బాలూనాయక్, రాయిశెట్టి వెంకన్న, గోసంగి భాస్కర్, ఎర్రం రాజు, ఆవుల ఉపేందర్, జాటోత్ సురేశ్, పులిపాటి సోమలింగం, శోభన్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

సీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

గార్ల, జూన్ 7 : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సీపీఐ నాయకులు శుక్రవారం స్థానిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలని కోరారు. సీపీఐ నాయకులు జంపాల వెంకన్న, రాగం రమేశ్, జనార్దన్, భీముడు, లోకేశ్ పాల్గొన్నారు.

తొర్రూరులో ప్రైవేట్ హాస్పిటల్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

ప్రైవేట్ హాస్పిటళ్ల తనిఖీ

తొర్రూరు, జూన్ 7 : డివిజన్ కేంద్రంలోని పలు ప్రైవేట్ హాస్పిటళ్ల అనుమతులకు సంబంధించి పత్రాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతిబాయి ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. పట్టణంలో నోద హాస్పిటల్, శ్రీ సూర్య డెంటల్ క్లినిక్, లోహిత్ డెంటల్ హాస్పిటల్, సుప్రీత హాస్పిటల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతి లేని లోహిత్ డెంటల్ హాస్పిటల్, రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన నోదా హాస్పిటల్‌కు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి హాస్పిటల్ యాజమాన్యం ధరల పట్టిక, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, అగ్నిప్రమాద నియంత్రణకు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని, జీవ వ్యర్థులను ఇష్టం వచ్చినట్లు పడవేస్తే చర్యలు తప్పవని తెలిపారు. తనిఖీల్లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్‌చార్జి డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ పాల్గొన్నారు.

టీజీఎంసీ ఆధ్వర్యంలో..

మరోపక్క జాతీయ వైద్య మండలి ఆదేశానుసారం తెలంగాణ వైద్య మండలి సభ్యులు డాక్టర్ ఎం శేషుమాధవ్, లీగల్ అండ్ యాంటీ క్వాకరి అసోసియేషన్ సభ్యులు డాక్టర్ సుదీప్ ఆధ్వర్యంలో పలు దవాఖానల్లో తనిఖీలు నిర్వహించారు. ఓ పక్క వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మరోపక్క టీజీఎంసీ వైద్యులు నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. గ్రామీణ వైద్యులుగా చెప్పుకుంటున్న కొంతమంది పెద్దస్థాయి ఆస్పత్రులు నిర్వహిస్తూ సంబంధం లేని వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. చైనాలో ఎంబీబీఎస్ చదివిన దిలీప్ కుమార్ అనే వైద్యుడు తొర్రూరులో కే సుదర్శన్‌తో కలిసి క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. నకిలీ వైద్య వ్యవస్థను ప్రోత్సహిస్తునందుకు సదరు డాక్టర్‌కు నోటీసులు జారీ చేసినట్లు శేషుమాధవ్ తెలిపారు.

ఇనుగుర్తి పీహెచ్‌సీలో..

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మహబూబాబాద్ డీఎంహెచ్ఓ కళావతిబాయి శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులు, వైద్య పరీక్షల ల్యాబ్‌ను పరిశీలించారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసూతిలు జరిగేలా చూడాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారికి చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లు

బిల్ కలెక్టర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

తొర్రూరు, జూన్ 7: మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లను తొలగించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని వారు కోరారు. ఈ మేరకు తొర్రూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లను తొలగించి వారి స్థానంలో వీఆర్వోలు, వీఆర్ఏలకు బాధ్యతలు అప్పగించాలని నిర్ణయిస్తూ ప్రభుత్వం ఇటీవల సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఆన్‌లైన్ బిల్లింగ్ మిషన్లను తాత్కాలిక బిల్ కలెక్టర్ల నుంచి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లను క్రమబద్ధీకరించి, పే స్కేల్ వర్తింపచేస్తామని గత ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని, కొత్త ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. బిల్‌కలెక్టర్లు ఎం.వెంకట్రాంనర్సయ్య, యాకయ్య, శంకర్, ఉపేందర్, వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు బాసటగా నిలవాలి

- ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

తొర్రూరు, జూన్ 7: రెడ్డి కులస్తుల్లో ఉన్న నిరుపేదలతో పాటు సమాజంలో అవసరార్థులకు ప్రభుత్వ పక్షాన చేయూతనందించేందుకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ 12వ వార్షికోత్సవాన్ని శుక్రవారం స్థానిక లయన్స్ భవన్ ఆవరణలో ఎడ్ల బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెడ్డి సంక్షేమ పరివార్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పేద రెడ్డి రైతులకు టార్పాలిన్లు, పవర్ స్ప్రేయర్లు అందించడం, మృతిచెందిన వారి కుటుంబాలకు ఆర్థికసాయం, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పక్షాన సంఘానికి ఎలాంటి అవసరం ఉన్నా తనవంతు సాయం అందిస్తానని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ముద్దం విక్రమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, కోశాధికారిగా వెన్నం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొండం నరసింహారెడ్డి, వల్లపురెడ్డి సుధీర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా తీగల ఉపేందర్‌రెడ్డి, కొత్త చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ కోశాధికారిగా రావుల అనిల్‌రెడ్డి, సొంటిరెడ్డి భాస్కర్‌రెడ్డితో ప్రమాణస్వీకారం చేయించారు. డైరెక్టర్స్ అచ్చిరెడ్డి, మహబూబ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, దేవేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, సతీశ్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వీరారెడ్డి, అశోక్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కార్యవర్గ ప్రతినిధులు

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 7 : జిల్లాలోని ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల రాజన్న, అల్వాల వీరయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు ఉపాధి కూలీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో ఎన్ఎంఎస్ యాప్‌ను తీసుకువచ్చి కూలీలకు అనేక సమస్యలు సృష్టిస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టంలో తాగునీరు, పలుగు, పారలు, సమ్మర్ అలవెన్స్ ఇవ్వకుండా నిధులను తగ్గించడం సరికాదన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుర్ర మహేశ్, వెంకన్న, రాజన్న, వెంకటేశ్వర్లు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీ.. ఒకరి మృతి

కొత్తగూడ, జూన్ 7: గుర్తుతెలియని ఆటో ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని గుంజేడులో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాల్య రాజ్‌కుమార్(33) కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. బహిర్భూమి కోసం గుంజేడు రోడ్డు వైపు నడుచుకుంటూ వెళ్తుండగా అదే మార్గంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు కొత్తగూడ పీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేశారు. రాజ్‌కుమార్‌ను నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. మృతుడికి తల్లి, చెల్లె ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో వారి రోధనలు మిన్నంటాయి.

పెనుగొండ క్రాస్ రోడ్డులో..

కేసముద్రం : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ నుంచి కేసముద్రం వైపు వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో సబ్‌స్టేషన్‌తండాకు చెందిన గుగులోత్ వీరన్న(46) అక్కడికక్కడే మృతి చెందాడు. గుగులోత్ వెంకన్నకు(35)కు తీవ్రగాయాలు కాగా స్థానికులు 108లో ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

ఒకరికి గాయాలు..

డోర్నకల్ : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన ఉయ్యాలవాడ క్రాస్‌రోడ్డు సమీపంలో శుక్రవారం జరిగింది. లింబ్యాతండాకు చెందిన లక్పతి ద్విచక్రవాహన